మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



## వజ్రోత్సవ కవి సమ్మేళనంలో జిల్లా కవులు

**మహబూబ్‌నగర్,ఆగస్టు 16 ప్రభాతవార్త :** తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ సాహిత్య అకాడమి ఆధ్వర్యంలో స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా హైదరాబాద్‌లోని రవింద్రభారతిలో నిర్వహించిన కవి సమ్మేళనంలో జిల్లాకు చెందిన కవులు కె. లక్ష్మణ్‌గౌడ్, డా. భీంపల్లి శ్రీకాంత్, వనపట్ల సుబ్బయ్య, పుట్టి గిరిధర్, బోల యాదయ్యలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో స్వాతంత్ర వజ్రోత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది పోరాటం చేశారు, అదేవిధంగా ప్రత్యేక తెలంగాణ కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేశామన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత ఒక్కో అడుగు వేసుకుంటూ అభివృద్ధి దిశగా పయనిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ సాహిత్య అకాడమి ఛైర్మన్ జూలూరి గౌరీశంకర్ సభాధ్యక్షత వహించారు. అనంతరం జిల్లా కవులను నగదు, శాలువాలతో సన్మానించారు.



16ఎంబిఎన్ఆర్ 3: జిల్లా కవులను సన్మానిస్తున్న దృశ్యం

## సామూహిక జాతీయ గీతాలాపనలో పాల్గొన్న అధికారులు,ప్రజాప్రతినిధులు



**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 16 ప్రభాతవార్త :** దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన వారిని, వారి కృషిని,కారణాలను నేటి యువత క్షుణ్ణంగా తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లాలో స్వతంత్ర భారత వజ్రోత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు మనస్ఫూర్తిగా పాల్గొంటున్నందు వల్లనే విజయవంతం అవుతున్నాయని అన్నారు. ప్రతి విద్యార్థి దేశానికి స్వాతంత్రం ఎలా వచ్చిందో తెలుసుకోవాలని, ఇందుకు ఎవరెవరు కృషి చేశారు? స్వతంత్రం వచ్చిన తర్వాత స్వతంత్ర ఫలాలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. స్వాతంత్రం సాధించిన విజయాలతో పాటు, స్వాతంత్రాన్ని ఎలా కాపాడుకోవాలో కూడా తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామరావు, అడిషనల్ ఎస్పీ రాములు, మున్సిపల్ ఛైర్మన్ కెసి నరసింహులు, ముడా ఛైర్మన్ గంజి వెంకన్న, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రాజేశ్వర్‌గౌడ్, జిల్లా రైతుబంధు కో ఆర్డినేటర్ గోపాల్ యాదవ్, ఆసుపత్రి అభివృద్ధి సలహా కమిటి సభ్యులు సత్యంయాదవ్,పబ్లిక్‌ప్రాసిక్యూటర్ జనార్ధన్,మున్సిపల్‌కమిషనర్ ప్రదీప్‌కుమార్,ఆర్డీఓ అనిల్‌కుమార్, ప్రత్యేక కలెక్టర్ పద్మశ్రీ, డీఎస్పీ మహేష్, మున్సిపల్ ఇంజనీర్ సుబ్రమణ్యం, స్వతంత్ర సమర యోధుడు వకీల్ భీమయ్య, పలువురు జిల్లా అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## భూసేకరణ పనులు తక్షణమే పూర్తి చేయాలి...

**జిల్లా ఇంఛార్జి కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్**



**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 16 ప్రభాతవార్త :** వివిధ ప్రాజెక్టుల కింద చేపట్టిన భూసేకరణ పనులు పెండింగ్‌లో ఉన్నట్లయితే తక్షణమే పూర్తి చేయాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన ఆయా ప్రాజెక్టుల కింద చేపట్టిన భూసేకరణపై ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించా రు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, జాతీయ రహదారులు, పేరూర్ రైల్వే స్టేషన్, కోయిల్‌సాగర్ ఎత్తిపోతల పథకాల కింద చేపట్టిన భూసేకరణ పనులపై సమీక్షిస్తూ ఇంకా ఎక్కడైనా పనులు పెండింగ్‌లో ఉన్నట్లయితే ఇంజనీరింగ్ అధికారులతో పాటు, ప్రత్యేక కలెక్టర్, ఆర్డీఓలు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి పూర్తి చేయాలని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, ప్రత్యేక కలెక్టర్ పద్మశ్రీ, ఆర్డీఓ అనిల్‌కుమార్, ఆయా ప్రాజెక్టుల ఇంజనీరింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు హాజరయ్యారు.

## జాతీయ గీతాలాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే, కలెక్టర్



**గద్వాల,ఆగస్టు 16 ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. సరిగ్గా ఉదయం 11.30 గం.లకు జిల్లా వ్యాప్తంగా జనగణమన గీతాన్ని ఆలపించారు. గద్వాల పట్టణంలో మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ గీతాలాపన కార్యక్రమంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, జిల్లా అదనపు కలెక్టర్ శ్రీహర్ష, గద్వాల మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్, జిల్లా అదనపు ఎస్పీ రాములునాయక్, వివిధ పాఠశాల విద్యార్థులు, కళాశాల విద్యార్థులు, గద్వాల ప్రజలు కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులను కలిసి ఫొటోలు దిగారు. అదేవిధంగా వివిధ పాఠశాలల్లోని చిన్నారులు వేషధారణలతో చేసిన ప్రదర్శనలు ఇచ్చిన చిన్నారులతో ఎమ్మెల్యే, ఛైర్మన్‌లతో కలిసి ఫొటోలు దిగారు. కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఛైర్మన్ గట్టు తిమ్మప్ప, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, గద్వాల డీఎస్పీ రంగస్వామి, సీఐ చంద్రశేఖర్, వైస్ ఛైర్మన్ బాబర్, కౌన్సిలర్లు, తెరాస పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## క్రీడల వల్ల మానసిక ఎదుగుదల వస్తుంది:జిల్లా ఇంఛార్జి కలెక్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 16 ప్రభాతవార్త :** క్రీడల వల్ల శారీరక ధారుడ్యంతో పాటు, మానసిక ఎదుగుదల సాధ్యమవుతుందని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న ఫ్రీడం కప్ పోటీలలో భాగంగా మంగళవారం జిల్లా స్పోర్ట్స్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలను ఆయన ప్రారంభించారు. కబడ్డి, ఖోఖో, వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లాలో గ్రామ, మండల స్థాయిలలో గడిచిన రెండు రోజులుగా కబడ్డి, ఖోఖో, వాలీబాల్, లాంగ్‌జంప్,షాట్‌పుట్ వంటి పోటీలను నిర్వహించడం జరిగిందని, ఈ పోటీలలో గెలుపొందిన వారికి ఈనెల 18న రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ చేతుల మీదుగా జ్ఞాపికలు ప్రధానం చేయడం జరుగుతుందని ఇంఛార్జి కలెక్టర్ వెల్లడించారు. జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల శాఖ అధికారి శ్రీనివాసులు, డిపిఆర్ఓ యు. వెంకటేశ్వర్లు, డివైఎస్ఓ కార్యాలయ మేనేజర్ విజయకుమార్‌లు ఇంఛార్జి కలెక్టర్ వెంట ఉన్నారు.

## భారత వజ్రోత్సవాలు ఒక అద్భుతం..

- ప్రతి రోజు విభిన్న కార్యక్రమాలతో స్వాతంత్ర్య ప్రత్యేకతను చాటుకుంటున్నాం..
- స్వాతంత్ర్య కోసం ప్రాణాలు అర్పించిన వారిని స్మరించుకుంటున్నాం..
- వనపర్తిలో 3వేల అడుగుల జాతీయ పతాకం ప్రదర్శన ఒక ప్రత్యేకత..
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



గీతాలాపనలో పాల్గొన్న మంత్రి



పతాక ఆవిష్కరణ లో పాల్గొన్న మంత్రి,కలెక్టర్



జాతీయ గీతాలాపన ర్యాలీలో పాల్గొన్న మంత్రి

వనపర్తి ప్రతినిధి,ఆగస్టు 16 ప్రభాతవార్త: స్వతంత్ర్య భారత వజ్రోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన జాతీయ గీతాలాపన కార్యక్రమం విజయవంతం చేసిన సందర్భంగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వజ్రోత్సవాలలో భాగంగా ఈనెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు ప్రతి రోజూ విభిన్న కార్యక్రమాలతో స్వాతంత్ర్య ప్రత్యేకతను చాటుతూ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆయన సూచించారు. వనపర్తి పట్టణంలో 3వేల అడుగుల(3కి.మీ) జాతీయ పతాకం ప్రదర్శన ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని, అంబేద్కర్ చౌరస్తానుండి కలెక్టరేట్ వరకు 3కిలో మీటర్ల మేర వేలాది మంది విద్యార్థులచే జాతీయ జెండాతో గీతాలాపన చేయడం జరిగిందని ఆయన వివరించారు. కార్యక్రమానికి సహకరించిన జిల్లా కలెక్టర్ కు, జిల్లా అధికారులకు, విద్యాశాఖ అధికారులకు, పోలీసు, వైద్యఆరోగ్య తదితర ప్రభుత్వ శాఖలకు, పాఠశాల యాజమాన్యాలకు, సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. వనపర్తి జిల్లా కేంద్రంలో సామూహిక గీతాలాపన, తెలంగాణలోనే జాతీయ జెండా(3 కి.మీ)ప్రదర్శన మొదటిదిదని, ఇందులో సుమారు 15 వేల మంది విద్యార్థులు, అధికారులు, యువత, ప్రజలు పాల్గొని అందరి సమన్వయంతో కార్యక్రమాన్ని విజవంతం చేసినట్లు ఆయన సూచించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్, రెవెన్యూ డి.వేణుగోపాల్, ఏఎస్పీ షాకీర్ హుస్సేన్, మున్సిపల్ ఛైర్మెన్ గట్టు యాదవ్, జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ లక్ష్మయ్య, డీఎస్పీ ఆనంద్ రెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గడీల పాలన అంతమొందించేందుకే బీజేపీ పార్టీలో చేరికలు..

**మాజీ మంత్రి హుజూరాబాద్ శాసన సభ్యులు ఈటల రాజేందర్.**

**ఈటల సమక్షంలో బీజేపీ లో చేరిన వనపర్తి తెలుగు మత్స్యకార సంఘం పట్టణ అధ్యక్షుడు నందిమళ్ల రవి..**



వనపర్తి జిల్లా బీజేపీ నాయకులతో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

**వనపర్తి టౌన్,ఆగస్టు 16 ప్రభాతవార్త:** హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ నివాసం శామీర్‌పేటలో మంగళవారం వనపర్తి కి చెందిన ముదిరాజ్ యువజన సంఘం అధ్యక్షుడు నందిమళ్ల రవి వడ్డెర సంఘం యువజన అధ్యక్షుడు రాంబాబు ఆధ్వర్యంలో 200 మంది మహిళలు, యువకులు పెద్దఎత్తున మాజీ మంత్రి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సమక్షంలో బీజేపీ లో చేరారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు ఈటల మాట్లాడుతూ వనపర్తి నుండి 200 కి.మీ దాటి మా నివాసానికి వచ్చి బీజేపీ పార్టీ లో చేరినందుకు వనపర్తి బీజేపీ నాయకులకు పార్టీలో చేరిన మహిళలకు, యువకులకు ఆయన శుభాభివందనాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీ ని అంతమొందించడానికి గడీల పాలన దించడానికి యువకులు మహిళలు పెద్దఎత్తున పార్టీలో చేరుతున్నందుకు సంతోషకంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ఉద్యమకారులను బయటకు పంపించి తెలంగాణ ద్రోహులను పార్టీలో చేర్చుకొని పాలనను కొనసాగిస్తున్నారని అందుకే తెలంగాణ ప్రజలు తిరగబడే రోజులు దగ్గర పడ్డాయని స్వచ్ఛందంగా తెలంగాణ నలుమూలల నుండి యువత, మహిళలు పెద్దఎత్తున బీజేపీ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. వనపర్తి లో కూడా దౌర్జన్య పాలన భూఅక్రమనలు అక్రమ ఇసుక దందాలతో పాలన మొత్తం మాఫియా గా మారిందని వేల కోట్లు అక్రమంగా సంపాదించి మళ్లీ గెలవాలని చూస్తున్నరని ఇలాంటి అక్రమదారులను, అవినీతి పరులను రాబోయే ఎన్నికల్లో ఓడించాలని అందుకు యువత ముందుకు రావాలని ఈటల రాజేందర్ కోరారు. కార్యక్రమంలో వనపర్తి జిల్లా బీజేపీ అధ్యక్షుడు ఎద్దుల రాజవర్దన్ రెడ్డి, రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, బి.కృష్ణ, బీజేపీ రాష్ట్ర నాయకులు అశ్వతామరెడ్డి, మహిళా మోర్చ రాష్ట్ర అధ్యక్షురాలు గీతామూర్తి, మహోళా మోర్చ జిల్లా ఇన్చార్జ్ యమున పాటక్, సీనియర్ నాయకులు జింకల కృష్ణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి డి.నారాయణ, మాధవరెడ్డి, జిల్లా కార్యదర్శి పరుశురాం, జిల్లా అధికార ప్రతినిధి బచ్చు రాము, సంతోష్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి సూగూరు రాము, రాయన్న, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ గౌడ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## నిడుగుర్తి గ్రామంలో వైఎస్ షర్మిల పాదయాత్ర..




దీక్ష ప్రారంభించిన షర్మిల

**ఉట్కూర్,ఆగస్టు 16 ప్రభాతవార్త :** ఉట్కూర్ మండల కేంద్రంలోని నిడుగుర్తి గ్రామంలో మంగళవారం వైఎస్ షర్మిల పాదయాత్ర 124వ రోజు కొనసాగింది. ఉదయం 10 గం.లకు సింగారం క్రాస్ రోడ్డు నైట్ క్యాంపు వద్ద నుంచి పాదయాత్రను ప్రారంభించిన షర్మిల జాజాపూర్, అప్పక్‌పల్లి గ్రామాల మీదుగా తన యాత్రను కొనసాగించారు. 124 రోజు 16 కి.మీ. పాదయాత్ర చేసి మక్తల్ నియోజకవర్గం ఉట్కూర్ మండలం నిడుగుర్తి గ్రామంలో నిరుద్యోగ దీక్షను ప్రారంభించారు. తెలంగాణలో వెంటనే పిఆర్‌సి కమిషన్ నివేదిక ప్రకారం లక్ష91 వేల ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని, నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం నిరుద్యోగ భృతి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ హయాంలో మూడు సార్లు ఉద్యోగ నోటిఫికేషన్లు వేశారని ఒకేసారి 50 వేల టీచర్ ఉద్యోగాలకు జంబో డీఎస్సీ నోటిఫికేషన్ వేసిన రికార్డు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్సార్‌కు ఉందన్నారు.ఇప్పుడు కెసిఆర్ ఎనిమిదేళ్ల అధికారంలో ఉండి ప్రతి వర్గాన్ని మోసం చేస్తున్నారన్నారు. వందల మంది నిరుద్యోగులు ఉద్యోగాలు వస్తాయని ఎదురు చూసి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఇప్పుడు నోటిఫికేషన్లు వేసి భయంకరంగా కాంపిటిషన్ ఉండేలా చేశారన్నారు. నిరుద్యోగుల ఆత్మహత్యలు కెసిఆర్ చేస్తున్న హత్యలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే మన ఉద్యోగాలు మనకే అన్నారని మరి స్వరాష్ట్రంలో నోటిఫికేషన్లు ఎక్కడికి పోయాయని ఆమె ప్రశ్నించారు.

## సీఎం సహాయ నిధి పేదల పాలిట వరం...

**-ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి**



గీతాలపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ

**కల్వకుర్తి,ఆగస్టు16, ప్రభాతవార్త:** పేద ప్రజలు అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం అధునాతనమైన వసతులతో కూడిన కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజల పాలిటవరమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కడ్తాల్ మండలం ఏక్వాయిపల్లికి చెందిన బి.లలితకు మంజూరైన రూ.44వేలు, చారకొండ మండలం జూపల్లి గ్రామానికి చెందిన జుబేదాకు మంజూరైన రూ.11 వేలు, ఖైరున్నిసాబేగంకు మంజూరైన రూ.32వేలు, ఎ.లింగమ్మకు మంజూరైన రూ.30వేలు, సీహెచ్.సైదమ్మకు మంజూరైన రూ.19వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరప్రధాయినిగా నిలుస్తోందన్నారు. ప్రమాదాల్లో గాయపడ్డవారు, అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ వల్ల ఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందారని, నిరుపేదలు ఎంతో ధైర్యంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ప్రాణాలతో జీవిస్తున్నారని ఆయన తెలిపారు.అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన వజ్రోత్సవాల్లో భాగంగా సీఎం కేసీఆర్ జీపీఓ గ్రాండ్ పోస్టు సర్కిల్ కార్యాలయంలో సామూహిక జాతీయ గీతాలపన కార్యక్రమంలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి,మంత్రిఎర్రబెల్లిదయాకర్‌రావు, పలువురు మంత్రులతో కలిసి పాల్గొన్నారు.

## న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలి : అనంతరెడ్డి

**- న్యాయవాది హత్యకు నిరసనగా న్యాయవాదుల ధర్నా**

**- నిరసనలోనే జాతీయగీతం ఆలపించిన న్యాయవాదులు**



**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 16 ప్రభాతవార్త :** న్యాయవాది విజయరెడ్డి హత్యకు నిరసనగా న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిరసన, ధర్నా నిర్వహించారు. జిల్లా కోర్టు బయట ధర్నా చేశారు. న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు అనంతరెడ్డి మాట్లాడారు. మొన్న వామనరావు దంపతులు, మల్లారెడ్డి, ఇప్పుడు విజయరెడ్డి హత్య ఇలా న్యాయవాదులను హత్య చేయడం బాధాకరమని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులను హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి, శిక్ష పడేలా చూడాలని చెప్పారు. ఇటువంటి సంఘటనలపై న్యాయవాదుల నిరంతరం పోరాటం ఉంటుందని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదిని హత్య చేసిన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సీనియర్ న్యాయవది ఎన్‌పి వెంకటేష్ మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకువచ్చి అమలు చేయాలని అన్నారు. న్యాయవాదులను టార్గెట్ చేసి చంపడం బాధాకరమని అన్నారు. 11.30 గం.లకు ప్రభుత్వం ఇచ్చిన పిలుపుకు బాధ్యతగా జాతీయగీతం ఆలపించారు. కార్యకమంలో న్యాయవాదులు, న్యాయవాదుల సంఘం మాజీ అధ్యక్షుడు చంద్రమౌళి, న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్. లక్ష్మారెడ్డి, కార్యదర్శి కృష్ణ, ఈసి మెంబర్ మన్నెం, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. కార్యక్రమానికి సీనియర్ సిటిజన్ సంఘం ప్రధాన కార్యదర్శి నాగభూషణం వచ్చి మద్దతు తెలిపారు.

## సామూహిక జాతీయ గీతాలాపన... దేశ సమైక్యతకు నాంది

**జడ్పీ ఛైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి**



**చిన్నచింతకుంట,ఆగస్టు 16 ప్రభాతవార్త :** 75వ స్వాతంత్ర వజ్రోత్సవాలలో భాగంగా ఎక్కడికక్కడ సామూహిక జాతీయ గీతాలాపన చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిలుపు మేంకు మంగళవారం బస్టాండ్ కూడలాలో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమానికి జడ్పీ ఛైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి పాల్గొని జాతీయ గీతాన్ని సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా జడ్పీ ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ సామూహిక జాతీయ గీతాలాపన దేశ సమైక్యతకు నాందిగా నిలుస్తుందని ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరిలో జాతీయభావం వెల్లివిరిసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 75వ స్వాతంత్ర వజ్రోత్సవాలు నిర్వహిస్తున్నారని ఈ ఉత్సవాలలో పాల్గొని స్వాతంత్ర పోరాటంలో అసువులు బాసిన మహనీయులను స్మరించుకోవాలన్నారు. నేటి యువత మహనీయుల జీవిత చరిత్రను తెలుసుకుని వారి స్ఫూర్తితో గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని ఆమె సూచించారు. బండర్‌పల్లిలోని అంతర్‌రాష్ట్ర రహదారిపై సామూహిక జాతీయ గీతాలాపన చేశారు. జడ్పీటిసి వట్టెం రాజేశ్వరి రాము తన స్వగృహంలో జాతీయ గీతాలాపన చేశారు. కార్యక్రమంలో ఎంపిపి హర్షవర్ధన్‌రెడ్డి, తహసిల్దార్ సువర్ణరాజు, ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి, సర్పంచ్ మోహన్‌గౌడ్, ఎంపిఓ అనిల్, జడ్పీ ఉన్నత పాఠశాల జిహెచ్ఎం రామలింగం, ఉపసర్పంచ్ లక్ష్మణ్, మండల కో ఆప్షన్ మహమూద్, పలు రాజకీయ పార్టీల నాయకులు నంబిరాజు, దశరథ్, కురువ రమేష్, పొర్ల వెంకటేష్, యాకోబ్, ఎస్. వెంకటేష్, శేఖర్, ప్రతాప్‌తో పాటు ఆయా శాఖల అధికారులు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

## జాతీయ గీతమా? ప్రతిజ్ఞా పాఠమా?

- ఎమ్మెల్యే ఆదేశించారు ...జిల్లా ఉన్నతాదికారులు పాటించారు
- స్వాతంత్ర్య వజ్రోత్సవాల వేళ ఎమ్మెల్యే గణ తంత్ర శుభాకాంక్షలు



నాగర్‌కర్నూల్ కలెక్టర్ కార్యాలయం
వద్ద ప్రతిజ్ఞా పద్ధతిలో ఎమ్మెల్యే జిల్లా అధికారులు



జాతీయ గీతాలాపన వేళ
ఎమ్మెల్యే, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు



జాతీయ గీతాలాపన వేళ పోలీస్ స్టేషన్ సమీపంలో సెల్యూట్‌చేస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,ఆగస్టు16 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు. ఐతే వేదిక పైనుండి ఎమ్మెల్యే ఇచ్చిన సూచనలు కలెక్టర్ ఎస్పీతోపాటు ఇతర ఉన్నతాదికారులు ప్రజా ప్రతినిధులు ,కొందరు ఉద్యోగులు విద్యార్థులు అమలు చేయగా మరికొందరు జాతీయ గీతాలాపన వేళ ఇది సరైన విధానం కాదన్న అనుమానాలతో గందర గోళ పరిస్థితి నెలకొనేలా చేసింది. జాతీయగీతాలాపన వేళ భారత పౌరుడు ఉండాల్సిన విధానంపై పలువురు చర్చించుకునేలా చేసింది. ఇదిలా ఉండగా స్వాతంత్ర భారత వజ్రోత్సవాలు జరుపుకుంటు ఒకరోజు ముందే స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్న వేళ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన షెడ్యూల్ మేరకు వేలాది మంది చిన్నా పెద్ద తేడా లేకుండా అన్ని వర్గాల పౌరులు రోడ్డుపై జాతీయ గీతాలాపన శుభ సమయం కోసం ఎదురుచూస్తున వేళ కలెక్టర్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన వేదికపైనుండి నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రిజనార్ధన్ రెడ్డి ప్రజలకు గణ తంత్ర దినోత్సవ శుభాకాంక్షలు చెప్పడం హాస్యాస్పదంగా మారింది. చేతులు ముందుకు చాచి జాతీయగీతం పాడినా ఎక్కడైనా ఆ గీతం ప్లే అవుతున్నప్పుడు పౌరులు ఉండాల్సిన స్థితిపై ఎమ్మెల్యే సూచనలు అగమ్య పరిచాయన్న భావన సర్వత్రా వ్యక్తమవుతున్నది. సాధారణంగా జాతీయ గీతం ఆలపించినప్పుడు యూనిఫాంలో ఉండే వారు సావ్‌దాన్ స్థితిలో ఉండాలి. సాధారణ పౌరులు గౌరవ సూచకంగా మౌనంగా అటెన్షన్‌గా నిలబడాల్సి ఉంటుందని, ఐతే జాతీయ పతాకం ఎగరవేసినవేళ మాత్రం ఖచ్చితంగా గౌరవ వందనం చేయాల్సి ఉంటుంది అన్నది ఇప్పటి వరకు అందరికీ తెల్సిన విషయం. 5జనవరి2015లో భారత ప్రభుత్వం ఇదే విషయాన్ని స్పష్టం చేసినట్లు కూడా పలువురు పేర్కొంటున్నారు. ఇక ప్రస్తుత విషయానికి వస్తే నాగర్‌కర్నూల్ కలెక్టర్ కార్యాలయం ముందురోడ్డు ప్రక్కన ఏర్పాటు చేసిన వేదికపై కలెక్టర్ ఉదయ్‌కుమార్ ,ఎస్సీ కె.మనోహర్ లతో పాటు ఇరువురు అదనపుకలెక్టర్‌లు ఉన్నారు. వేదిక క్రింద పక్కన పలువురు ప్రజాప్రతినిధులు సాదారణ పౌరులు విద్యార్థులున్నారు. ఈ క్రమంలో వేదికపైనుండి ఓ అధికారి సూచనలు ఇస్తూ రోడ్డుకు ఇరువైపులా ఉన్నవిద్యార్థులు ఒకరికి మరొకరికి మధ్య చేతి దూరంలో ఉండేలా నిలుచోవాలంటూ సూచనలు ఇచ్చారు.ఈ క్రమంలో ఎమ్మెల్యే మర్రిజనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ గీతం ఆలపించే వేళ అందరూ చేతులు ముందుకు చాచి జనగణమణపాడాలంటూ ఆదేశించడంతో అందరిలో గందరగోళం ప్రారంభమైంది. కాగా నిర్ణీత వేళ జాతీయగీతం ప్రారంబంకాగానే ఎమ్మెల్యేతోపాటు కలెక్టర్ ఎస్పీ ఇతర అధికారులు ప్రజా ప్రతినిధులు వేదిక సమీపంలో ఉన్న వారు ఎక్కువ శాతం చేతులుముందుకుచాపి ప్రతిజ్ఞ చేస్తున్నట్లు నిలబడిపోయారు. ఇక రోడ్డు వెంబడి పలు కూడళ్లలో నిలుచున్న వారు యూనిఫాలో ఉన్న పోలీస్ ఇతర శాఖల అధికారులు సావ్‌ధాన్ స్థితిలో మాత్రమే ఉండి గీతాలాపనచేశారు.మొత్తం మీద ఎమ్మెల్యేచెప్పడం జిల్లాఉన్నతాదికారులు పాటించడం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. వజ్రోత్సవాల వేళ జాతీయగీతాలాపన సమయంలో ప్రతిజ్ఞా ముద్రా? సావధాన్ ముద్రా? ఇంతకాలం అనుసరిస్తున్నది కరెక్టా ఎమ్మెల్యే చెప్పిందే సరైనదా అన్న సందేహాలు పలువురువ్యక్తంచేస్తున్నారు.

**ఎమ్మెల్యే గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు**

75వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా భారత ప్రభుత్వం స్వతంత్ర భారత స్వర్ణోత్సవాలు పక్షం రోజుల పాటు నిర్వహిస్తున్నారు. రోజుకో వినూత్న కార్యక్రమంతో స్వాతంత్రానికి పూర్వం నేటి పరిస్థితులను ఒకసారినెమరు వేసుకునేలా చేస్తున్నది. మారుమూల పల్లెల్లో సైతం ఇంటిటా జండాలతో వజ్రోత్సవ వేడుకలు కళ్లకుకట్టినట్లు చూపిస్తున్నాయి. ఐతే నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యేమాత్రం వేదికపైనుండి ఉపన్యసిస్తూ నియోజక వర్గప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు చెప్పడంతో పలువురు ముక్కున వేలువేసుకుంటున్నారు.

## మంత్రి నిరంజన్ రెడ్డి చేతుల మీదుగా రిటైర్డ్ బీఎస్ఎఫ్ జవాన్ కు ఘన సన్మానం..



**శ్రీరంగాపూర్,ఆగస్టు 16 ప్రభాతవార్త:** మండల పరిధిలోని తాటిపాముల గ్రామానికి చెందిన కొమిరమోని శ్యామ్ సుందర్ ను సన్మానించిన మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి. 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రిటైర్డ్ బీఎస్ఎఫ్ జవాన్ భారత మాత సేవలో 20 సంవత్సరాల సుదీర్ఘ కాలం బార్డర్ లో పని చేసి, పశ్చిమ బెంగాల్ బార్డర్ లో తన కర్తవ్యన్ని, తూచ తప్పకుండా పాటించి, గత నెల 31వ తేదీన ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా భారత స్వతంత్ర్య వజ్రోత్సవ 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నఈ శుభవేళ భారతదేశ రక్షణ కోసం శ్యాం సుందర్ పాటుపడ్డ విషయాన్ని తెరాస వనపర్తి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దాడి యోగానంద రెడ్డి, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో తెలుగు శ్యాం సుందర్ ను సాదరంగా ఆహ్వానించి శాలువా, పూలమాలలతో స్వీట్ తినిపించి ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం మీరు ఇక నుండి పని చేయాలని, మీరు 20 సంవత్సరాలుగా దేశానికి చేసిన సేవలు వెల కట్టలేనిదని మంత్రి అన్నారు. కార్యక్రమంలో తెరాస వనపర్తి సోషల్ మీడియా సెల్ కన్వీనర్ దాడి యోగానంద రెడ్డి, మున్సిపల్‌చైర్మెన్ గట్టుయాదవ్, మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, తెరాస పట్టణ అధ్యక్షుడు పలుస రమేష్ గౌడ్, తెరాస నాయకులు జి.రాములు యాదవ్, కోళ్ల వెంకటేష్, వేణుగోపాల్, ప్రేమ్‌నాథ్ రెడ్డి, ఉంగళం తిరుమల్, జాత్రు నాయక్, ఆవుల రమేష్, ఆరకంటి శ్రీను, వజ్రాల సాయిబాబ, ఎండి ఖాదర్, ఎండి ఉస్మాన్, బండలయ్య, బోయ మురళి, తెరాస యూత్ నాయకులు, సూర్య వంశం గిరి, మంద రాములు, అనుపాటి రాము, రమేష్,మహేష్, తదిత రులుశ్యాం సుందర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## వేడుకల సందర్భంగా విద్యార్థులకు సన్మానం..



**వీపనగండ్ల,ఆగస్టు 16 ప్రభాతవార్త:** 75వ వజ్రోత్సవ వేడుకల సందర్భంగా తూముకుంట ప్రభుత్వ పాఠశాల యందు నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఎంపీటీసీ రాముడు తూముకుంట 9.8 జీపీఏ సాధించి వనపర్తి జిల్లా ప్రభుత్వ పాఠశాల విభాగంలో ప్రథమ ఉత్తీర్ణత సాధించిన ఇందుకు రూ.3వేలు నగదు ప్రోత్సాహం అందించడం జరిగింది. ద్వితీయ బహుమతి సాధించిన శ్రీకాంత్ రూ.2 వేల నగదు ప్రోత్సాహం అందించడం జరిగింది. ఎంపీటీసీ రాము మాట్లాడుతూ విద్యార్థులకు చదువులో బలహీనా వర్గాల పిలల్లఉ ప్రస్తుతం ఉన్న విద్యావిధానంలో మందుకు రావడం సంతోషకరమైనటుటవంటి విధానమని జిల్లాలోనే తూముకుంట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మొదటి ర్యాంకులు సాధించడం గొప్పతనాన్ని వారు కొనియాడారు ప్రస్తుత విద్యా విధానంలో ప్రైవేట్, ప్రభుత్వం విద్యావిదానం కొనసాగుతున్నందున ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలో డబ్బు ఉండేటటువంటి వాళ్ల చదువులు చదువుకునే స్థితి మన 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో సందర్భంగా విద్యా విధానంలో వ్యత్యాసాలను చూస్తున్నామని వారు అన్నారు. ఇలాంటి వ్యత్యాసాలు లేనటువంటి విద్యా విధానం పేద ధనిక అనేది లేకుండా సమానమైనా విద్యా విధానం కోసం మనమంతా కృషి చేయాలన్నారు. ఈ రోజు ప్రైవేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులే మెరుగు అని 10వ తరగతిలో ఫలితాల్లో చూపించడం జరిగిందని వారు అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను కొనియాడారు. విలువైన సమాచారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వీపనగండ్ల మండల జడ్పీటీసీ మాధూరి, కిరణ్ కుమార్ గౌడ్, తూముకుంట సింగిల్‌విండో చైర్మెన్ రామన్ గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ దిష్టి బొమ్మ దగ్ధం..



**జల్లాఘనపురర్,ఆగస్టు 16 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో మంగళవారం మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం జనగామ లోని దేవరప్పలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రజాసంగ్రామ యాత్ర శాంతి యుతంగా నడుస్తుంటే టీఆర్ఎస్ నాయకులు రాళ్లదాడి చేయడం సిగ్గు చేటు అని దుయ్యబట్టారు. ప్రజాస్వామ్యాన్ని ఖుని చేసి సీఎం కేసీఆర్ పాలన చేస్తున్నాడని ఆరోపించారు. కేసీఆర్ చేస్తున్న దుష్టపాలనను మండల బీజేపీ శాఖ ఖండిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బుచ్చిబాబు, ఆశన్న, శివశంకర్, ఆంజనేయులు, గోపి నాయక్, సత్యం, భద్రయ్య, రామిరెడ్డి, వెంట్రామిరెడ్డి, గోపి, కొండల్, పురుషోత్తం, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల బలోపేతానికి దాతల సహకారం అవసరం..

### విద్యార్థులకు క్రీడా దుస్తుల ప్రధానంలో ఎంపీపీ మామిళ్లపల్లి

**పాన్‌గల్,ఆగస్టు 16 ప్రభాతవార్త:** ప్రభుత్వ బడుల బలోపేతంలో దాతల సహకారం ఎంతైన అవసర మని పాన్‌గల్ మండల పరిషత్ అధ్యక్షుడు మామి ళ్లపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పాఠశాల పూర్వ విద్యార్థి సాయి కుమారన రెడ్డి తన సొంత ఖర్చుతో రూ.15వేలు వెచ్చించి కొనుగో లు చేసిన క్రీడా దుస్తులను ఎంపీపీ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు క్రీడాల్లో సైతం రాణించాలనే ఉద్దేశ్యంతో వారికి అవసరమైన క్రీడా దుస్తులు సాయి కుమార్ రెడ్డి కొనుగోలు చేసి ఇవ్వడం అభినందనీయమన్నారు. ఇదే తరహాలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు క్రీడా మౌలిక వసతులు కల్పించేందుకు దాతలు తమ దాతృత్వాన్ని చాటుకోవాలని కోరారు. తెలం గాణ ప్రభుత్వం ప్రభుత్వ బడుల బలోపేతం కోసం మన ఊరు మన బడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అందులో భాగంగా పాన్‌గల్ మండలంలో పాఠశాలలు ఎంపిక కావడం జరిగిందని, ఇప్పటికే అన్ని పాఠశాలల్లో అభివృద్ధి పనులు ప్రారంభమై చివరి దశకు చేరుకున్నట్లు తెలిపారు. మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా సైతం దాతల సహకారం తీసుకోవాలని ప్రభుత్వం ప్రత్యేకంగా పాఠశాలలకు సంబంధించి బ్యాంకు ఖాతాలను తెరిచిందని పాఠశాలల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలకునే వారు సంబందిత పాఠశాల ప్రధానోపాధ్యాయులను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, తెరాస జిల్లా నాయకులు జ్యోతి నందన్‌రెడ్డి, మండల తెరాస అధ్యక్షుడు రాము యాదవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ హైమావతి, పీఈటీ సుధీర్ రెడ్డి,ఉపాధ్యాయ బృందం, నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏ ల సమస్యలు పరిష్కరించాలి..

**అమరచింత,ఆగస్టు 16 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో వీఆర్ఏ లకు పేస్కేలు అమలు చేస్తానని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకొని వీఆర్ఏ ల సమస్యలు పరిష్కరించాలని వీఆర్ఏ జేఏసీ అమరచింత మండల అధ్యక్షుడు మహిమూద్, ముని స్వామి, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జేఏసీ ఆధర్యంలో పట్టణంలో తహసిల్దార్ కార్యలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం ముందు 23వ రోజు నిరవధిక సమ్మె కొనసాగించారు. అర్జున్, గాయిత్రి, శ్రీను, శాంతన్న, హన్మంతు, వెంకటన్న, వీరితో పాటు ఆయా గ్రామాల వీఆర్ఏ లు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు సైకిల్‌లు వితరణ..

**జల్లాఘనపూర్,ఆగస్టు 16 ప్రభాతవార్త:** 75 సంవత్సరాల స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా భాగ్యనగర్ రోటరీ క్లబ్ శాఖ ఆధ్వర్యంలో పర్వతాపూర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలకు 10 సైకిళ్ల లను వితరణ చేసినట్లు సర్పంచ్ నిర్మల సుదర్శనాచారి తెలిపారు. సైకిళ్లను బహుకరించడానికి సహకరించిన రోటరీ క్లబ్ జిల్లా గవర్నర్ రాజశేఖర్ రెడ్డి, ప్రెసిడెంట్ రామకృష్ణ, మాజీ ప్రెసిండెంట్ వాడ్యాల సతీష్ రెడ్డి, తదితర రోటరీ క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. పేద విద్యార్థుల చదువుకు ప్రోత్సహించడం వారి ఔన్నత్యాన్ని తెలుపుతుందని అన్నారు.

## స్వాతంత్ర్య సంబరాల్లో మున్సిపల్ కార్మికులకు అవమానం..

### స్వాతంత్ర్య వేడుకల్లో సాధారణంగా ఇచ్చే దుస్తులు అడిగిన శానిటేషన్ కార్మికులను దూషించిన అధికారులు..సంబందిత అధికారులపై చర్యలు తీసుకోవాలి..



**వనపర్తి టౌన్,ఆగస్టు 16 ప్రభాతవార్త:** 75 సంవత్సరాల స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా సామూహిక జాతీయ గీతం ఆలపించి కార్మికులకు జరిగిన అవమానాన్ని తెలుసుకొని మున్సిపల్ కార్యాలయంలో నిరసన వ్యక్తం చేసిన అచల పక్షం ఐక్యవేదిక. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా మున్సిపల్ కార్మికులకు ఆగస్టు 15న మున్సిపల్ కౌన్సిల్ నుండి దుస్తుల పంపిణీ కార్యక్రమం ఉంటుంది . కానీ 75 వసంతాల వజ్రోత్సవ వేడుకల సంబరాల వేళ మున్సిపల్ అధికారులు శానిటేషన్ సిబ్బందికి జెండా ఎగుర వేసిన తరువాత దుస్తులు పంపిణీ చేయరా అని అడిగినందుకు సంబందిత అధికారులు ఖఃఏం మమ్మల్ని అడుగుతావా అని బలిసిందా" అని దూషిస్తూ శానిటేషన్ సిబ్బందిని బెదిరిం చినట్లు విషయం తెలుసుకున్న అచలపక్ష ఐక్యవేదిక నాయకుడు సతీష్ యాదవ్ మున్సిపల్ కార్యాల యం ముందు నిరసన వ్యక్తం చేస్తూ సంబందిత అధికారులు వెంటనే శానిటేషన్ సిబ్బందికి బేషరత్తుగా క్షమాపణ చెప్పాలని అట్టి అధికారి పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చిరంజీవి, ఉపాధ్యక్షుడు వెంకటేష్, సభ్యులు ఆంజనే యులు, సతీష్ పాల్గొన్నారు.

## జాతీయ గీతాలాపనలో వేలాదిగా పాల్గొన్న సకల జనులు..




పాన్‌గల్ మంబడల కేంద్రంలో సామూహిక గీతాలాపనలో ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్ రెడ్డి తదితరులు



గాంధీజీ విగ్రహం ముందు సామూహిక గీతాలాపన చేస్తున్న అధికారులు



జాతీయ గీతాలాపన చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు



పాత గ్రామ పంచాయితీ ఆవరణలో జాతీయ గీతాలాపన చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



75 ఆకారంలో కూర్చునసపన విద్యార్థులు

**పాన్‌గల్,ఆగస్టు 16 ప్రభాతవార్త:** భారతదేశానికి స్వతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ప్రభుత్వం స్వతంత్ర్య వజ్రోత్సవాలలో భాగటంగా మంగళవారం నిర్వహించిన సామూహిక జాతీయ గీతాలాపనలో సకల జనులు వేలాదిగా పాల్గొన్నారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాలలో పాఠశాలలు గ్రామ పంచాయితీలు తదితర కార్యాలయాల దగ్గర జరిగిన సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో స్వచ్ఛందంగా ప్రజలు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర జరిగినకార్యక్రమంలో దాదాపు 2500 మంది ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు, యువకులు, రాజకీయ పార్టీల నాయకులు విద్యార్థులు పాల్గొని ప్రభుత్వం సూచించిన సమయంలో సామూహికంగా జాతీయగీతాన్ని పాడారు. అనంతరం చేపట్టిన కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కస్తూర్బా పాఠశాల విద్యార్థినిలు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్ రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ విష్ణువర్దన్ రెడ్డి, ఎంపీడీఓ నాగేశ్వర్ రెడ్డి, ఎస్ఐ నాగన్న, ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ లు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు మహ్మద్ మునిరుదద్దీన్, కళాశాల ప్రిన్సిపల్ ప్రకాశం శెట్టి, ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి, కస్తూర్బా ప్రత్యేక అధికారిని హేమలత, మండల తెరాస అధ్యక్షుడు రాము యాదవ్, మండల పంచాయితీ అధికారి రఘురాం, కురుమయ్య, ఏపీఓ సక్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**అమరచింతలో సమూహిక గీతాలాపన విజయవంతం..**

రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావే ఆదేశాల మేరకు 75వ స్వతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా సామూహిక జాతీయ గీతాలాపన సందర్భంగా మంగళవారం అమరచింత పట్టణంలో బస్టాండ్ దగ్గర మహాత్మాగాంధీ, డా.బిఆర్.అంబేద్కర్ విగ్రహాలకు ఆయా శాఖల అధికారులు పూలమాలలు వేశారు. అనంతరం గాంధీజీ విగ్రహం ముందు ప్రభుత్వ ఉద్యోగులు, ఆయా పాఠశాలల విద్యార్థులు ప్రజలు సామూహిక జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వి.మంగమ్మ నాగభూషణం, తహసిల్దార్ సింధూజ, ఎంపీడీఓ జ్యోతి, స్థానిక ఎస్ఐ జయన్న, మున్సిపల్ వైస్ చైర్మెన్ ఎస్ఎ రాజు, నాగభూషణం గౌడ్, టీఆర్ఎస్ మండల అధ్యక్ష/డు రమేష్ ముదిరాజ్, అక్కల నరసింహులు గౌడ్, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**జల్లాఘనపురంలో అట్టహాసంగా జాతీయ గేయ ఆలాపన..**

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వెనక భాగంలో గల మైదానంలో ప్రజా ప్రతినిధులు, అధికారుల ఆధ్వర్యంలో మంగళవారం అట్టహాసంగా జాతీయ గేయాలాపన చేశారు. విద్యార్థులు త్రివర్ణ పతాక రంగులు గల బెలూన్ లను ఒకే సారి వందలాదిగా గాలిలోకి ఎగుర వయడంతో బెలూన్ లు త్రివర్ణ పతాక ఆకారంలో ఎగిరిపోవడం అబ్బుర పరిచింది. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ జాతీయ గేయాలాపన ప్రతి భారతీయుడు బాధ్యతగా పాడాలని ఆకాక్షించారు. విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకొని భావిభారత తరాలకు బంగారు బాటలు వేయాలన్నారు. నాటి స్వాతంత్ర్య ఉద్యమ కారుల చరిత్రలు నేటి బాలలు అలవరుచుకొని వారి మార్గదర్శకంలో బంగారు భవిష్యత్ ను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. నేడు దేశ స్వాతంత్ర్య అభించి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా వజ్రోత్సవ వేడుకలను కనివినీ ఎరుగని విధంగా జరుపుకుంటున్నామని తెలిపారు. నాటి ఉద్యమ స్ఫూర్తిని భావి తరాల వారికి అందించడానికి వజ్రోత్సవ వేడుకలు ఉపయోగపడుతాయని తెలిపారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వేలాది మంది విద్యార్థులు త్రివర్ణ పతాకా బెలూన్ లను ఎగుర వేయడానికి సహకరించిన దాతలు మురళీధర్ రెడ్డి, క్యామ రాజును పలువురు అభినందించారు. త్రివర్ణ పతాక ఆకారంలో విద్యార్థులు నిలబడి బెలూన్ ను ఒకే సారి గాల్లోకి వదిలారు. కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణ నాయక్, జడ్పీటీసీ సామ్మా నాయక్, పీఏసీఎస్ చైర్మెన్ మురళీధర్ రెడ్డి, వైస్ చైర్మెన్ క్యామ రాజు, సర్పంచ్ వెంకటరమణ, మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య, ఉపసర్పంచ్ యాదగిరి, తహసిల్దార్ భానుప్రకాశ్, ఎంపీడీఓ విజయ్ కుమార్, ఎంఈఓ ఉషారాణి, ఎంపీఓ రాజు, ప్రిన్సిపల్ రాధ, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఘనంగా సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం..**


**శ్రీరంగాపురంలో** మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో మంగళవారం భారతదేశ 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం మండల కేంద్రంలో పాత గ్రామ పంచాయితీ ఆవరణలో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆర్ గాయిత్రి పృధ్వీరాజ్, జడ్పీటీసీ రాజేందప్రసాద్ యాదవ్, సర్పంచ్ వినిలా రాణి కురుమయ్య, ఎంపీడీఓ ప్రసన్న కుమారి, ఎస్ఐ కేటి మల్లేష్, తహసిల్దార్ అబ్రహం లింకన్, అన్ని గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ ఆవరణలో జాతీయ గీతాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శ్రీరంగాపురం ఉపసర్పంచ్ చీర్ల శివసాగర్, ఎంపీటీసీ గూడెం ఎల్లస్వామి, కోఆప్షన్ షరీఫ్, ఎంపీఓ రాజు, ఆర్ఐ రాధాకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ రామ్మోహన్ రావు, పంచాయితీ కార్యదర్శి సహదేవుడు, నాయకులు నరేష్ నాయుడు, బి.ఆంజనేయులు, సంపత్ నాయుడు, గుంటి వెంకటేష్ సాగర్, బందెల వెంకటేష్ నాయుడు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల కేంద్ర పెద్దలు, యువత, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

**గోపాల్‌పేటలో జాతీయ గీతాలాపన..**

భారతస్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల మైదానంలో మంగళవారం జాతీయగీతాలాపన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. 75 నెంబర్ ఆకారం వచ్చే విధంగా విద్యార్థులను కూర్చోబెట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ సంధ్య, జడ్పీటీసీ మందా భార్గవి, తహసిల్దార్ సునిత, ఎస్ఐ నవీద్, సర్పంచ్ శ్రీనివాసులు, హెచ్ఎం రమాకాంత్, రైతు బంధు మండల అధ్యక్షుడు తిరుపతయ్య యాదవ్, మండల కోఆప్షన్ సభ్యుడు మతిన్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడుకోదండం, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోటేశ్వర్, ఉపసర్పంచ్ శివ, ఉపాధ్యయులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది..

### జిల్లా పరిషత్ పాఠశాలలకు డిజిటల్ స్క్రీన్ లు ఏర్పాటు..ఈనెల 24వ తేదీ నుండి తలపెట్టిన రాత్రి బస కార్యక్రమంపై మంత్రి సమావేశం..




ఐడీఓసీ సమావేశ మందిరంలో మాట్లాడుతున్న మంత్రి



సమావేశానికి హాజరైన జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు

**వనపర్తి ప్రతినిధ్,ఆగస్టు 16 ప్రభాతవార్త:** ఈనెల 24వ తేదీ నుండి ప్రతి బుధవారం జిల్లా అధికారులు గ్రామాలలో రాత్రి బస చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో ఈనెల 24వ తేదీ నుండి తల పెట్టిన రాత్రి బస కార్యక్రమంపై మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంతి మాట్లాడుతూ గ్రామాలలో పర్యవేక్షిస్తూ, గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు వివరించారు. ప్రతి బుధవారం రాత్రి బస చేయాలని జిల్లా అధికారులకు ఆయన ఆదేశించారు. వనపర్తి నియోజకవర్గంలో 9 మండలాలలో 50 గ్రామాలలో ఒక మండలానికి 6 గ్రామాల చొప్పున పర్యవేక్షించాలని, మున్సిపాలిటీ పరిధిలో వనపర్తి వనపర్తి మున్సిపాలిటీ లో (2) ప్రతి బుధవారం(2)వార్డులలో అన్ని శాఖల అధికారులు హాజరై పర్యవేక్షించాలని ఆయన సూచించారు. విద్యకు ప్రాధానాన్యతనిస్తూ(7)జిల్లా పరిషత్ పాఠశాలలకు డీజీల్ స్క్రీన్ లు ఏర్పాటు చేసినట్లు మంత్రి సూచించారు. ఇంకా ఎవరైనా దాతల సహకారం అందించినట్లుయితే మరికొన్ని పాఠశాలలకు డిజిటల్ బోధన ద్వారా విద్యను అందించడానికి ఉపయుక్తంగా ఉంటుందని ఆయన తెలిపారు. మీడియా ప్రతినిధులు పది డ్రాలను ఎంపిక చేసి పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. అక్కడి ప్రధాన సమస్యలు గుర్తించి వివరాలు అందించాలని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందితేనే, దేశం అభివృద్ధి చెందుతుందని ఆమె సూచించారు. జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు ప్రతి ఒక్కరు సమన్వయంతో ముందుకు వెళ్లాలని ఆమె సూచించారు. జర్నలిస్టు రాము మాట్లాడుతూ ఆయా శాఖల అధికారులు గ్రామాలను దత్తత తీసుకొని అక్కడి సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించినట్లయితే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఆయన తెలిపారు. సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు పురుషోత్తం మాట్లాడుతూ మండలాల బృందాలను ఏర్పాటు చేసినట్లయితే సత్ఫలితాలు వస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఆశీశ్ సంగ్వాన్, రెవెన్యూ డి.వేణుగోపాల్, మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయ్ 4 వర్ధంతి..



అటల్‌బీహారీ వాజ్‌పేయ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పిస్తున్న బీజేపీ నాయకులు

**అమరచింత,ఆగస్టు 16 ప్రభాతవార్త:** బీజేపీ అమరచింత శాఖ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని అటల్ బీహారి వాజ్‌పేయ్ 04వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక భాజాపా కట్ట దగ్గర ఆయన చిత్రపటానికి పూలమాల వేసి బీజేపీ శ్రేణులు నివాళులు అర్పించారు. ఈసందర్భంగా పట్టణ అధ్యక్షుడు క్యామ భాస్కర్ మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజ్‌పేయ్ 1925 డిసెంబర్ 25న మధ్యప్రదేశ్ లోని గాల్వియర్ జన్మించి 2018 ఆగస్టు 16వ తేదీన న్యూఢిల్లీలో మరణించారని తెలిపారు. బీజేపీ పార్టీ మొట్టమొదటి సారిగా ప్రధాన మంత్రి పదవి పొందిన నేతల ఆయన అని మొట్టమొదటి సారి లోక్ సభకు మినహాయించి రెండవ సారి లోక్‌సభకు ఎన్నికై 3,9వ లోక్‌సభలకు తప్ప 14వ లోక్‌సభ ముగిసే వరకు జనసంగ్ పార్టీ కి అధ్యక్షుడుగా పని చేసి 1980 నుండి 1986 వరకు బీజేపీ వ్యవస్థాపక అధ్యక్షిగా సేవలు అందించారు. అని అదేవిధంగా 1996 లో తొలిసారిగా భారతీయ జనతా పార్టీ నుండి ప్రధాని మంత్రి పదవియోగం పొంది అది కేవలం 13 రోజులకే పరిమితం కాగా 1998 లో రెండవ సారి ప్రధాన మంత్రి పదవి పొంది 13నెలలు పరిపాలించారని అదేవిధంగా 1999 లో 13వ లోక్‌సభ ఎన్నికల అనంతరం మరోసారి ప్రధాన మంత్రి పదవి చేపట్టి 2004 114వ లోక్‌సభ ముగిసే వరకు పదవిలో కొనసాగారు అని తెలుపుతూ ఆయన ప్రధాన మంత్రి పదవిలో ఆధునిక భారత్ నిర్మాణంలె కీలపాత్ర పోషించారని, అత్యుత్తమ విధానాలతో దేశ గమనాన్ని మార్చిన నేత అని, పాలనలో ఊపిరి పోసుకున్న టెలికాం, స్వర్ణ చతుర్భుజ జి ప్రాజెక్టు, ఓపెన్ స్కై పాలసీ, సూక్ష్మ సేద్యం, గ్రీన్ఫిల్డ్ ఎయిర్‌పోర్టు ల వంటి సంస్కరణలు ఆయన పరిపాలన గొప్పదనాన్ని తెలియజేస్తుందని అంత గొప్ప పరిపాలన అందించినందుకు గాను ఆయనకు భారతరత్న అవార్డు దక్కిందని అందకే ఆయన వర్దంతి రోజున ఆ భారతరత్న స్మృతికి యావత్ భారతవాని నివాళిలు అర్పిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ సాగర్, మంగ అనిల్ కుమార్, ఉపాధ్యక్షుడు రఘురాం రెడ్డి, పట్టణ సీనియర్ నాయకులు నరాల సిద్దు, మంగలి జగనాదం, ఏబు, గొల్ల శ్రీనివాసులు, మేర్వ అనిల్, మాల విష్ణు, స్వాగత్ నరసింహులు, బీజేవైఎం రాష్ట్ర నాయకులు మేర్వ రాజు, జిల్లా కార్యదర్శి మరాటి అశోక్, జిల్లా ఉపాధ్యక్షుడు నరాల నారాయణ తదితరులు ఉన్నారు.

## వాల్మీకుల ధర్నాను విజయవంతం చేద్దాం..



కరపత్రాన్ని విడుదల చేస్తున్న వాల్మీకి నాయకులు

**శ్రీరంగాపూర్,ఆగస్టు 16 ప్రభాతవార్త:** రాష్ట్ర వాల్మీకి బోయ ఐక్య కార్యచరణ పిలుపు మేరకు ఈనెల 22వ తేదీన కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించుట కొరకు దివంగత నేత మాజీ ఎంపీపీ లక్ష్మినారాయణ విగ్రహానికి పూలమాల వేసి కరపత్రాన్ని విడుదల చేశారు. మొట్టమదటిగా శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో అన్ని గ్రామల నుండి పెద్ద ఎత్తున ప్రతి ఇంటి నుంచి ఒకరు వాల్మీకులు తరలివచ్చి జిల్లా కేంద్రంలో నిర్వహించే కార్యక్రమాన్ని విజవంతం చేయాలని పిలునిచ్చారు. ఈ కార్యక్రమంలో హరిశంకర్ నాయుడు, నరేష్ నాయుడు, సంపత్ నాయుడు, వెంకటేష్ నాయుడు, ప్రశాంత్ నాయుడు, గోవిందు, బి.చంద్రయ్య, తొక రవి, స్వామి, రాము, మహేష్, గంగాధర్, బాలచంద్రయ్య, కవిత, చంద్రమ్మ, సుజాత, నాగమ్మ, శివరాజు, తదితరులు వాల్మీకి పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, సీఎం సహానిధి చెక్కుల పంపిణీ..



చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి

**శ్రీరంగాపూర్,ఆగస్టు 16 ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి 24 చెక్కులను, ముఖ్యమంత్రి సహాయనిధి 36 చెక్కులను లబ్దిదారులకు మంగళవారం పెబ్బేరు మార్కెట్ యార్డ్ ఆవరణలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. మంత్రి నిరంజన్ మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల పెండ్లిళ్ల భారం కావొద్దని సీఎం కేసీఆర్ ఈ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. దేశంలో కళ్యాణలక్ష్మి పథకం కింద రూ.లక్ష116 ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు. ఆసరా పథకం కింద వృద్దులు, వితంతువులకు రూ.2016, దివ్యాంగులకు రూ.3016 ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అపన్నారు. సంక్షేమ పథకాలతో పేదలకు టీఆర్ఎస్ సర్కార్ అండగా నిలుస్తుందని, సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో రాష్టాన్ని దేశంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దారని ప్రశంసించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్, పెట్రోల్, డీజీల్ ధరలు పెంచడంతోపాటు ప్రతి వస్తువుపై జీఎస్టీ విధించడం పై మధ్యతరగతి కుటుంబీకులకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజా, రైతు వ్యతిరేక విధానాన్ని అవలంబిస్తున్న బీజేపీ కి వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ది చెప్తారని ప్రజలు అన్ని గమనిస్తున్నారని మంత్రి అన్నారు. సంక్షేమ పథకాల అమలులో ఏ రాష్ట్రం తెలంగాణకు సాటి రాదన్నారు. దేశంలో బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్టాలు తీవ్ర కరెంట్ సంక్షోభం ఎదుర్కొంటున్నాయని మంత్రి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ ఒక్క సంక్షేమ పథకం కూడా ఆపలేదు. ప్రణాళిక బద్ధంగా తెలంగాణ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. ప్రజల ఆశీస్సులు ఉన్నంత వరకు ఏశక్తులూ టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏం చేయలేవని మంత్రి స్పషటం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆర్.గాయిత్రి గాయిత్రి పృధ్వీరాజ్, తహసిల్దార్ అబ్రహం లింకన్, ఎస్ఐ కేటీ మల్లేష్, జానంపేట సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, నాగరాల సర్పంచ్ నిర్మల రాధాకృష్ణ, నాగసానిపల్లి సర్పంచ్‌ఆంజనేయులు నాయుడు, గుంటి వెంకటేష్ సాగర్, సంపత్ నాయుడు, తెరాస నాయకులు, వివిధ గ్రామాల లబ్దిదారులు పాల్గొన్నారు.

## సామూహిక జాతీయ గీతాలాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే, కలెక్టర్



**నాగర్‌కర్నూల్,ఆగస్టు 16 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు నాగర్‌కర్నూల్ జిల్లాలో నిర్వహించిన జాతీయ గీతాలాపన కార్యక్రమంలో ప్రజలందరు పాల్గొని విజయవంతం చేసినందుకు జిల్లా కలెక్టర్ సి. ఉదయ్‌కుమార్ అభినందనలు తెలిపారు. మంగళవారం ఉదయం 11.30 గం.లకు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు,అన్నిమండలాలు, ప్రతిగ్రామ పంచాయతీలో ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, వ్యాపార సముదాయాలు ప్రతిచోట ఏకకాలంలో జాతీయ గీతాలాపన నిర్వహించడం జరిగిం దన్నారు. ఎప్పుడు హడావిడి, సౌండ్ పొల్యూషన్‌తో ఉండే నాగర్‌కర్నూల్ పట్టణంలో ఉదయం 11.25గం.లకు రోడ్డుమొత ం బ్లాక్‌చేసి 11.40గం.లకు ఏకకాలంలో పట్టణంలోని ప్రజలు, విద్యార్థులు, పోలీసులు, ఉద్యోగులు ప్రతిఒక్కరు కుల,మత వర్గ,లింగ విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరు జాతీయ గీతాలాపన చేయడం గొప్ప విజయమని కొనియాడారు. వజ్రోత్సవాల్లో భాగంగా రాబోయే 5 రోజులు జరిగే వివిధ కార్యక్రమాలకు సైతం ప్రజల భాగస్వామ్యం అవసరమని ముఖ ్యంగా రేపు జరిగే రక్తదాన శిబిరంలో జిల్లా వ్యాప్తంగా ఆరోగ్యవంతమైన యువతీ, యువకులు రక్తదానం చేసి ఆరోగ ్య పరంగా ఆపదలో ఉన్న సాటి వ్యక్తికి జీవనదానం చేయాలని ప్రజలను కోరారు.కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రంకొరకు తమ కుటుంబాలను, తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి అమరులైన ఎందరో మహానుభావులను స్మరించుకోవడానికి, స్వాతంత్రం వచ్చాక ఈ75సంవత్సరాల్లో భారతదేశం సాధించిన అభివృద్ధి గురించి స్మరించుకోవడానికి కేంద్ర,రా ష్ట్రప్రభుత్వం స్వతంత్ర వజ్రోత్సవాలు నిర్వహించడం జరుగు తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మనోహర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ మనుచౌ దరి, అదనపు కలెక్టర్, రెవెన్యూ మోతిలాల్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**-రూ.30 వేల ఆర్థిక సహాయం అందజేత**

**తెల్కపల్లి,ఆగస్టు 16 ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన భోగరాజు చెన్నయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి మంగళవారం పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండల పరిధిలోని రామ్‌రెడ్డిపల్లి గ్రామానికి చెందిన భాషన్న కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించి రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా మండల కేంద్రానికి చెందిన బిషాన్‌బీ అనారోగ్యానికి గురై మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ హనుమంతరావు, రైతుబంధు మండల అధ్యక్షులు మాధవరెడ్డి, ఎంపిటిసిలు ఆర్. రమేష్, లక్ష్మమ్మ, సింగిల్ విండో వైస్ ఛైర్మన్ మామిళ్లపల్లి యాదయ్య, మాజీ సింగిల్ విండో ఛైర్మన్ లక్ష్మారెడ్డి, సుందర్‌రెడ్డి, బాషమౌనిరాములు, టౌన్ అధ్యక్షుడు సత్యం, పర్వతాలు, టిఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు కాశమ్మ, రాంరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ యాదవరెడ్డి, తిరుమల్‌రెడ్డి, మైనార్టీ అధ్యక్షులు గౌస్‌మైనొద్దిన్, ఆవుల ఆంజనేయులు, కడుకుంట్ల అచ్యుతారెడ్డి, నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్‌పేయి వర్ధంతి


**అయిజ,ఆగస్టు 16 ప్రభాతవార్త :** పట్టణంలోని బిజెపి కార్యాలయంలో మంగళవారం మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారి వాజ్‌పేయి వర్ధంతిని మండల బిజెపి నాయకులతో కలిసి జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు రామచంద్రరెడ్డి వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి వాజ్‌పేయిని మనం చిరకాలం స్మరించుకోవాలని ప్రపంచ దేశాలను ఎదిరించి మన భారతదేశంలో అణుబాంబు తయారీని చేపట్ ్ట విజయం సాధించారని దేశంపట్ల దీక్ష దక్షతలు ఉన్న నేతగా వాజ్‌పేయి మన్ననలు పొందారని వారిని స్మరించుకోవడం మనందరి బాధ్యతగా మెలగాలని సూచించారు. పట్టణ అధ్యక్షులు నరసింహయ్యశెట్టి, అలంపూర్ ఐటి కన్వీనర్ నవీన్‌కుమార్, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రదీప్‌కుమార్, బిజెవైఎం మండల అధ్యక్షులు తూముకుంట అంజి, బిజెవైఎం పట్టణ అధ్యక్షులు అంజి, పట్టణ ఉపాధ్యక్షుడు అశోక్, ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షులు లక్ష్మణాచారి, ఉపాధ్యక్షులు బ్రహ్మయ్య ఆచారి, మైనార్టీ మోర్చా అధ్యక్షులు షరీఫ్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు పట్టణ కడుమంచి ఆది, మండల ఏసు, ఓబిసి ప్రధాన కార్యదర్శి వినోద్ ఆచారి, ఓబిసి కార్యవర్గ సభ్యుడు ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

## గద్వాలలో న్యాయవాదుల విధుల బహిష్కరణ

**నడిగడ్డ, ఆగస్టు 16 ప్రభాతవార్త :** నల్గొండ జిల్లాకు చెందిన న్యాయవాది గాదే విజయ్‌రెడ్డి దారుణ హత్యను నిరసిస్తూ గద్వాల బార్ అసోసియేషన్ మంగళవారం కోర్టు విధులను బహిష్కరించింది. ఈ సందర్భంగా బార్ అధ్యక్షులు బి.శోభారాణి, ప్రధాన కార్యదర్శి మండ్ల మధుసూదన్‌బాబులు మాట్లాడుతూ విజయ్‌రెడ్డి హత్య జరిగాక దోషులను వెంటనే అదుపులోకి తీసుకోవడంలో ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. సిట్‌ను ఏర్పాటు చేసి దోషులకు సత్వరంగా శిక్ష పడేలా చేయాలని వారు డిమాండ్ చేశారు. న్యాయవాదుల రక్షణకోసం కఠిన చట్టం తీసుకురావాలన్నారు. అనంతరం బార్ అసోసియేషన్‌లో న్యాయవాదులు రెండు నిమిషాలు మౌనం పాటించి విజయ్‌రెడ్డి మృతిపట్ల తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు కృష్ణమూర్తి, మనోహర్, పూజారి శ్రీధర్, పూజారి శ్రీనిత, శ్రీజ, షఫిఉల్లా, సురేష్, సత్యనారాయణ, చందు, వెంకట్రాంరెడ్డి, వినోదచారి, మురళి, శ్రీనివాసులు, శ్రీకాంత్, మన్సూర్, ఖాజా, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## సమయ పాలన పాటించని ఉపాధ్యాయులు...

**-ప్రార్థన చేపించిన వార్డు సభ్యులు**



**వెల్దండ,ఆగస్టు16,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ వేల కోట్ల రూ॥లు ఖర్చు పెడుతున్న ఎక్కడో ఓ చోట ప్రభుత్వం యొక్క ఆచరణలో అమలుకు నోచుకోవడం లేదు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లింది. పాఠశాలకు వస్తున్న విద్యార్థులకు, తల్లిదండ్రులకు నమ్మకం కలిగించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉన్నది. కానీ అందుకు భిన్నంగా మండల పరిధిలోని పలు పాఠశాలలకు ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. వెల్దండ మండల పరిధిలోని చెర్కూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఒక ప్రధానోపాధ్యాయుడు, ఇద్దరు ఉపాధ్యాయులు విధులు నిర్వర్తిస్తున్నారు. మంగళవారం పాఠశాల సమయానికి రావాల్సిన ఉపాధ్యాయులు సమయానికి మించి 45నిముషాలు గడించిన ఉపాధ్యాయులు రాకపోవడంతో విషయాన్ని తెలుసుకున్న వార్డు సభ్యులు భీమరాజు విద్యార్థులతో ప్రార్థన చేయించారు. ఇట్టి విషయంపై ఎంఈఓను **వివరణ కోరగా...** సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామని, పాఠశాలను సందర్శించి సమయపాలన పాటించని ఉపాధ్యాయులకు మెమోలు జారీ చేస్తామన్నారు.

## మూసపేటలో సామూహిక జాతీయ గీతాలాపన

**మూసపేట,ఆగస్టు 16 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో భారతదేశ స్వతంత్ర 75వ వజ్రోత్సవాల్లో భాగంగా పోలీస్‌శాఖ ఆద్వర్యంలో మంగళవారం ఉదయం 11.30 గం.లకు బస్టాండ్ చౌరస్తాలో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థినీ, విద్యార్థులు హాజరై సామూహిక గీతాలాపన చేశారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామప్రజలు, అధికారులు, మండల ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## పదవ తరగతి టాపర్లకు ప్రోత్సాహం అందజేత

**కొల్లాపూర్,ఆగస్టు 16 ప్రభాతవార్త :** క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో పదవ తరగతి టాపర్లకు ప్రోత్సాహం అందజేశారు. కొల్లాపూర్ రెవెన్యూ డివిజన్ అధ్యక్షుడు పతంజలి శంకర్‌గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని 11 ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతిలో ప్రథములుగా నిలిచిన 12 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 1116 అందజేసి విద్యార్థినీ, విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో స్థానిక ఎంఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, స్థానిక సబ్ ఇన్స్‌పెక్టర్ బాలవెంకటరమణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. క్లాస్‌మేట్ క్లబ్ సైన్స్ సలహాదారుడు రామచంద్రరావు, క్లాస్‌మేట్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కాశిపురం మహేష్,కార్యదర్శి రమేష్, మండల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపేద బాలికలను బడిలో చేర్చాలి

**తహసిల్దార్ జె.సువర్ణరాజ్**

**చిన్నచింతకుంట,ఆగస్టు 16 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద, అనాధ బాలికలు చదువుకు దూ రంగా ఉంటూ నిరక్షరాస్యులుగా మారుతున్నారని తహ సిల్దార్ సువర్ణరాజు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం గ్రామ సచివాలయం ముందు ఆపరేషన్ మోర్సీ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద, అనాధ బాలికలకు నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్ర మానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామాలలో చదువు మానేసిన బాలికలు, పేద, జోగిని బాలికలు, తండ్రి లేదా తల్లిలేని బాలికలను ఉన్నత స్థితికి తీసుకొచ్చేందుకు ఆపరేషన్ మెర్సీ ఇండియా ఫౌండేషన్ చేయూతను అందిస్తున్నందుకు ఆయన అభినందించారు. అనాధ, నిరుపేద బాలికలను వృత్తి శిక్షణలో భాగంగా టైలరింగ్, కంప్యూటర్ శిక్షణ ఇవ్వనున్నట్లు ఓఎంఐఎఫ్ జిల్లా కో ఆర్డినేటర్ హాజమ్మ తెలిపారు. చిన్నచింతకుంట మండలం నుండి 70 మంది బాలికలకు నిత్యావసర వస్తువులను అందజేశారు. అనంతరం సర్పంచ్‌తో పాటు అధికారులకు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ మోహన్‌గౌడ్, ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి, ఆయా రాజకీయ నాయకులు కురువ రమేష్, యాకోబ్, పొర్ల వెంకటేష్, ప్రతాప్, ఐఎంఐఎఫ్ నిర్వాహకులు స్టీవా, మండల కో ఆర్డినేటర్ ఎల్లప్ప, మెడికల్ కో ఆర్డినేటర్ శ్యాంసన్, ఫీల్డ్ కో ఆర్డినేటర్లు ప్రశాంత్, హనుమంతు, రజని, లక్ష్మి, నిర్మల పాల్గొన్నారు.



# వజ్రోత్సవాల్లో సామూహిక జాతీయ గీతాలపన...



పట్టణంలో సామూహిక జాతీయ గీతాలపన చేస్తున్న దృశ్యం



జాతీయ గీతాలపన చేస్తున్న దృశ్యం



జాతీయ గీతాలాపన చేస్తూ సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే, అధికారులు

**కల్వకుర్తి,ఆగస్టు16, ప్రభాతవార్త:** భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో నిర్వహిస్తున్న వజ్రోత్సవాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో సగటు మనిషికి కూడా జాతీయ జెండా విలువలను తెలిసే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ, పోలీస్, పంచాయతీ, ఏఓ, ఎపీఎం శాఖల అధికారులతో పాలమూరు చౌరస్తాలో సామూహిక జాతీయ గీతాలపన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకు ముందు పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులతో జాతీయ జెండాలను చేతపట్టుకొని పట్టణంలోని పురవీధుల గుండా ప్రజా ప్రతినిధులతో కలిసి అమరు లను స్మరిస్తూ పాలమూరు చౌరస్తాకు చేరుకొని ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి తెచ్చుకున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వజ్రోత్సవ కార్యక్రమంలో ఘనంగా నిర్వహించుకోవడం సంతోషమని పేర్కొన్నారు. వజ్రోత్సవాల్లో నిర్వహించే కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేసేందుకు కలిసికట్టుగా రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, వైస్ చైర్మన్ షాహేద్, టీఆర్ఎస్ పార్టీ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్, ఎంపీపీ సామ మనోహర చెన్నకేశవ, డీఎస్పీ గిరిబాబు, సీఐ సైదులు, ఎస్ఐలు రమేష్, వెంకట్‌రెడ్డి, ఆర్డీఓ రాజేష్‌కుమార్, తహసీల్దార్ రాంరెడ్డి, మున్సిపల్ కమీషనర్ జాకీర్ అహ్మద్, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు ఉన్నారు.

**తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో...**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పిలుపు మేరకు కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామంలో దారమోని కృష్ణయ్య వ్యవసాయ పొలంలో వరి నాట్లు వేస్తున్న వరి రైతు కూలీలతో కలిసి తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు దారమోని గణేష్ ఆధ్వర్యంలో సామూహిక జాతీయ గీతాలపన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జాగృతి సభ్యులు, రైతులు తదితరులు ఉన్నారు.

**వెల్దండలో మారుమోగిన జాతీయ గీతాలపన...**

స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా వెల్దండ మండల కేంద్రంలోని హైదరాబాద్-శ్రీశైలం జాతీయ ప్రధాన రహదారిపై వివిధ



జాతీయ గీతాలాపనలో పాల్గొన్న వివిధ పాఠశాలల విద్యార్థులు

పాఠశాలలకు చెందిన విద్యార్థులు, మహిళా, యువజన సంఘాలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు 11.30గంటలకు చేరుకొని సామూహిక జాతీయ గీతాలపన చేపట్టారు. కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీఓ మోహన్‌లాల్, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఎస్ఐ నర్సింహ్ములు, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, ఎంపీఓ సునిత, ఏఓ మంజుల, ఏపీఎం రాములునాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్‌నాయక్, ఆయా పార్టీల నాయకులుయెన్నం కృష్ణారెడ్డి, మట్ట వెంకటయ్యగౌడ్, హెచ్ఎంలు అంజయ్య, జైపాల్‌రెడ్డి, శ్రీనివాసులు, పుష్పలత, జైపాల్‌రెడ్డి, జంగయ్య యాదవ్, జూలూరి బాలస్వామి, శేఖర్, ఎర్ర శ్రీను, శంకర్, గజిని శ్రీను,కృష్ణారెడ్డి, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

**ప్రతి ఒక్కరు దేశభక్తిని అలవర్చుకోవాలి**

**-ఎర్రవల్లిచౌరస్తాలో ఎమ్మెల్యేఆధ్వర్యంలో జాతీయ గీతాలాపన**

**-గీతాలాపనలో పాల్గొన్న 1500ల మంది విద్యార్థులు**

**ఇటిక్యాలలో..** ప్రతి ఒక్కరు దేశభక్తిని అలవర్చుకుని జాతీయ సమైక్యతకు పాటుపడాలని అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం విద్యార్థులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా భారత స్వతంత్ర వజ్రోత్సవాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం 11.30 గం.లకు ఎక్కడి వారు అక్కడే పాల్గొని జాతీయ గీతాలాపన కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వ పిలుపుతో మండల పరిధిలోని పదవ పటాలంలో అసిస్టెంట్ కమాండెంట్ సాంబశివరావు ఆధ్వర్యంలో జాతీయ గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. 44వ నంబర్ జాతీయ రహదారి ఎర్రవల్లి చౌరస్తాలో అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం, ఉమ్మడి జిల్లా మాజీ జడ్పీ ఛైర్మన్ బండారి భాస్కర్, సిఐ సూర్యనాయక్, తహసిల్దార్ సుబ్రమణ్యంల ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 1500ల మంది విద్యార్థినీ, విద్యార్థులు, టిఆర్ఎస్ నాయకులు, ప్రజలు, వాహనదారులు కలిసి జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం మాట్లాడుతూ మహనీయుల త్యాగాల ఫలితంగా భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని వారి త్యాగాలు మరువలేనివని రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు భారత స్వతంత్ర దినోత్సవ వజ్రోత్సవాలను పురస్కరించుకుని అందరం ఒకేచోట చేరి ఒకే సమయానికి జాతీయ గీతాలాపన చేయడం చరిత్రలో నిలుస్తుందన్నారు. ప్రతి ఒక్కరు దేశభక్తిని జాతీయ సమైక్యత కోసం పాటుపడాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. బీచుపల్లి గురుకుల పాఠశాల, కస్తూర్బాగాంధి విద్యాలయం, సరస్వతి టెక్నో పాఠశాల, ఏకశిల ఇంటర్నేషనల్ పాఠశాల, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల, అయిజ గురుకుల పాఠశాలలకు చెందిన సుమారు 1500లమంది విద్యార్థులు ఉదయం పదిన్నర గంటల నుండి ఎర్రవల్లి చౌరస్తాలో జాతీయ జెండాలను చేతపట్టుకుని దేశభక్తిని చాటుకున్నారు. అంతేకాక బీచుపల్లి గురుకుల పాఠశాల విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, పాఠశాలలు, పంట పొలాల్లో కూడా ఒకేచోట చేరి జాతీయ గీతాలాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు డా. అజయ్, ఎంపిపి స్నేహ శ్రీధర్‌రెడ్డి, జడ్పీటిసి హనుమంతురెడ్డి, పుటాన్‌దొడ్డి సింగిల్ విండో ఛైర్మన్ రంగారెడ్డి, అలంపూర్ మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ రాందేవ్‌రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గిడ్డారెడ్డి, ఎర్రవల్లి సర్పంచ్ రవి, సింగిల్ విండో వైస్ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు నీలి శ్రీనివాసులు, గుమ్మ గోవర్ధన్, సుధాకర్‌రెడ్డి, నరసింహారెడ్డి, కృష్ణసాగర్, ఎంఈఓ రాజు, ఎంపిఓ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ అజిత్, ఆర్ఐ ప్రశాంత్‌గౌడ్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన శ్రీ మాత పోచమ్మ బోనాలు...

**కల్వకుర్తి, ఆగస్టు 16, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలో శ్రీ మాత పోచమ్మ బోనాలు మంగళవారం అంగరంగా వైభవంగా నిర్వహించారు. బోనాల ఉత్సవాల్లో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, టీఆర్ఎస్ పార్టీ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్ స్థానిక కౌన్సిలర్లతో కలిసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల మొదటి రోజులో భాగంగా అమ్మవారికి కుంకుమార్చనలతో పాటు వేరే కార్యక్రమాలను ఆలయ అర్చకులు చేపట్టారు. పట్టణంలో పలువురు మహిళలు అమ్మవారికి భోనం కుండల్లో నైవేధ్యాలను తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు. ఉత్సవాల్లో పాల్గొన్న ప్రజా ప్రతినిధులను ఆలయ నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించా రు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, పీఏసీఎస్ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు నూనెయాదమ్మ, శ్రీనివాస్, సూర్యప్రకాష్‌రావు, గోపిరెడ్డి లక్ష్మిరాంరెడ్డి, చైతన్య కిశోర్‌రెడ్డి, మంజుల రాఘవేందర్‌గౌడ్, తలసాని సౌజన్య, ఏజాస్, గోరటి శ్రీనివాసులు, బావండ్ల మంజుల, చందన, శ్రీధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ షాన్‌వాజ్‌ఖాన్, కోఆప్షన్ సభ్యులు మనోహర్‌రెడ్డి, నాయకులు చిన్న రాంరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, హన్మనాయక్, సతీష్, చిన్న, బావండ్ల మధు, మదన మురళి, ఆనంద్‌గౌడ్, బొమ్మ ఆంజనేయులు, సుధాకర్, రామకృష్ణ, కేశవులు, రమాకాంత్‌రెడ్డి, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, శివ, ఉత్సవ కమిటీ అధ్యక్షులు బొట్టు రాజు, కోశాధికారి రుక్కులు, స్వామి, శాలీవాహన సంఘం అధ్యక్షులు సత్యం, శ్రీనివాస్, చంద్రయ్య తదితరులు ఉన్నారు.



పూజలు నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు

## వృద్ధులకు అండగా నిలుద్దాం...

**- స్వాతంత్ర్య వజ్రోత్సవాల నిర్వహణ గర్వకారణం... - డీడబ్ల్యూఓ టీయూ వెంకటలక్ష్మి**

**కల్వకుర్తి, ఆగస్టు 16, ప్రభాతవార్త:** జీవిత చరమాంకంలో చివరి దశలో ఉన్న వృద్ధులపై వివక్ష చూపకుండా, అండగా నిలుద్దామని జిల్లా సంక్షేమాధికారి టీయూ వెంకటలక్ష్మి కోరారు. స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో ప్రతి ఒక్కరు పాల్గొనడం గర్వకారణమని ఆమె పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలో ప్రజల భాగస్వామ్య సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలో స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో 9వ రోజు మంగళవారం కొనసాగాయి. వృద్ధాశ్రమంలో వృద్ధులకు అంగన్‌వాడీ టీచర్లు, స్వెటర్లు పండ్లను సమకూర్చారు. ఈ కార్యక్రమానికి డీడబ్ల్యూఓ టీయూ వెంకటలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై వృద్ధులకు స్వెటర్లు, పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీడబ్ల్యూఓ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా నిర్వహిస్తున్న స్వాతంత్ర్య వజ్రోత్సవాలను విజయవంతం చేస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వృద్ధులకు స్వెటర్లు, పండ్లను సమకూర్చిన అంగన్‌వాడీ టీచర్లను డీడబ్ల్యూఓ వెంకటలక్ష్మి అభినందించారు. పీబీఎస్ వృద్ధాశ్రమ నిర్వాహకులు పీ.వెంకటయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి, అంగన్‌వాడీ టీచర్లు, వృద్ధాశ్రమ సిబ్బంది, వృద్ధులు తదితరులు ఉన్నారు.



స్వెటర్లు పంపిణీ చేస్తున్న డీడబ్ల్యూఓ టీయూ వెంకటలక్ష్మి

## జిల్లాలో కవులకు కొదవలేదు:జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 16 ప్రభాతవార్త :** కవులు, కళాకారులకు కొదవలేని జిల్లా మహబూబ్‌నగర్ జిల్లా అని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి అన్నారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో స్వతంత్ర స్ఫూర్తి- వజ్రోత్సవ దీప్తి అన్న అంశంపై నిర్వహించిన కవి సమ్మేళనానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్‌గానే కాక కవయిత్రి కూడా అయిన ఆమె ఈ సందర్భంగా కవిత చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లా ఎందులోనూ వెనకబడి లేదని, ముఖ్యంగా సంస్కృతి సాహిత్యంలో ఎవరికి తీసిపోని విధంగా జిల్లాలో ఎంతోమంది కవులు, కళాకారులున్నారని అన్నారు. కవులతో పాటు, జిల్లాలో కవయిత్రుల సంఖ్య కూడా పెరుగుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఇంఛార్జి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మాట్లాడుతూ స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా కవులు తెలుగు భాష ద్వారా వారి భావాలను వ్యక్తికరించేందుకు ఇది మంచి అవకాశమని అన్నారు. జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ కోడుగల్ యాదయ్య, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.సీతారామారావు మాట్లాడుతూ సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు సమావేశానికి అధ్యక్షత వహించారు. జిల్లా హౌసింగ్ ఈఈ వైద్యం భాస్కర్, డిఎస్ఓ వనజాత, మైనార్టీ సంక్షేమ అధికారి ఇందిర, డిపిఓ,సిపిఓ, సోషల్ వెల్ఫేర్ డిడిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవులు, స్వతంత్ర స్ఫూర్తి – వజ్రోత్సవ స్ఫూర్తిపై కవితలను చదివి వినిపించారు.



మాట్లాడుతున్న ఇంఛార్జి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్

## మండలంలో ప్రభుత్వ భూములు కబ్జా..

**- దొంగ సర్టిఫికెట్లతో ప్రభుత్వ భూములు ఆక్రమణ - 250 గజాలు సర్టిఫికెట్‌తో కోటి 80 లక్షలకు విక్రయం**

**మక్తల్,ఆగస్టు 16 ప్రభాతవార్త :** మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూమి ఎలాంటి అనుమతులు పొందకుండా దొంగ సర్టిఫికెట్‌తో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి దానిని ప్రభుత్వం ద్వారా పొందినట్లు సర్టిఫికెట్లు పుట్టించుకుని తదనంతరం మక్తల్‌లో ఓ వ్యాపార వేత్తకు కోటి 20 లక్షలకు విక్రయించినట్లు అధికారికంగా వెల్లడైంది. ప్రభుత్వ భూములు కబ్జా చేస్తూ యదేచ్ఛగా కోట్లు సంపాదిస్తున్న సంబంధిత అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయ. వెంటనే జిల్లా అధికారులు స్పందించి మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములను సర్వే నిర్వహించి నిజమైన లబ్దిదారులకు న్యాయం చేకూర్చాలని అనర్హులపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందిస్తారా లేదా వేచి చూద్దాం.



ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేస్తున్న దృశ్యం

## జైలర్ శ్రీనివాస్‌ను సన్మానించిన సహాయ ఫౌండేషన్ సభ్యులు



**మహబూబ్‌నగర్,ఆగస్టు 16 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా జైలు జైలర్ శ్రీనివాస్‌ను సహాయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు టంకరి శివప్రసాద్ యాదవ్, సభ్యులు జవది కేశవనంద్‌లు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

## 30వ వార్డులో ప్రమాదవశాత్తు నెమలి మృతి..



**వనపర్తి టౌన్,ఆగస్టు 16 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణ పరిధిలోని 30వ వార్డు పరిధిలో మంగళవారం నెమలి మృతి చెందింది. కాలనీకి సమీపంలో ఉన్న అటవీ ప్రాంతం నుండి మంగళవారం సాయంత్రం ఇండ్ల మధ్యలోకి రావడంతో జనాలు నెమలిని చూడడానికి వెళ్లగా ఎగిరిపోతూ ఎత్తైన ఇంటికి ఢీ కొని మృతి చెందింది. ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ సురేందర్ గౌడ్ స్పందించి నెమలిని ఆసుపత్రికి తీసుకెళ్లే ప్రయత్నించగా అప్పటికే మృతి చెందింది. విషయాన్ని పట్టణ ఎస్ఐ యుగంధర్ రెడ్డి కి సమాచారం ఇవ్వగా పోలీసులు నెమలిని స్వాధీనం చేసుకున్నారు.

## ఘనంగా జాతీయ గీతాలాపన



**రాజాపూర్,ఆగస్టు 16 ప్రభాతవార్త :** రాజాపూర్ ముఖ్య కూడలిలో మంగళవారం సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు, పలుశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ గీతాలాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. జాతీయ రహదారిపై వెళ్లే వాహనాలు సైతం గీతాలాపన సమయంలో వాహనాలు ఆపి జాతీయ గీతాలాపన చేశారు. కార్యక్రమంలో పలు పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సామూహిక జాతీయ గీతాలాపన

**తెల్కపల్లి,ఆగస్టు 16 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో స్థానిక పోలీస్‌శాఖ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సామూహిక జాతీయ గీతాలాపన ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు స ్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ హనుమంతరావు, స్థానిక సర్పంచ్ సురేఖ బాలగౌడ్, ఎంపిటిసి రమేష్, ప్రముఖులు, అన్ని పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి భాస్కర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రేషన్ పంపిణీలో జిల్లాకు 2వ స్థానం

**నాగర్‌కర్నూల్,ఆగస్టు 16 ప్రభాతవార్త :** రేషన్ పంపిణీలో రాష్ట్రంలో నాగర్‌కర్నూల్ జిల్లా 2వ స్థానంలో నిలిచిందని అదనపు కలెక్టర్ మోతిలాల్ తెలిపారు. రేషన్ బియ్యాన్ని సద్వినియోగం చేసుకుని వందశాతం రేషన్ పంపిణీ జిల్లాగా గుర్తింపు తేవాలని ఆయన కోరారు.

## జూరాలకు పెరుగుతున్న భారీ వరద

**ధరూర్,ఆగస్టు 16 ప్రభాతవార్త :** ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు వరద నీరు భారీగా వచ్చి చేరుతున్నది. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలో కురుస్తున్న భారీ వర్షాలతో మంగళవారం సాయంత్రం ప్రాజెక్టుకు 2.52.000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రావడంతో 44 క్రస్ట్ గేట్లను ఎత్తి 2.30.336 క్యూసెక్కుల వరదను దిగువకు విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మరో 27380 క్యూసెక్కుల నీటిని విద్యుత్ ఉత్పత్తి నిమిత్తం వినియోగిస్తున్నారు.